# మనుషులు మారుతారా?

## 1

ఇంద్రసభలో ఆనాడు పెద్దలమధ్య వివాదం కొత్తటాపిక్ మీద జరిగింది. ఇంద్రునికి కుతూహలం కలిగింది. కొంతమంది వివాదం చాలించాక వసిష్ఠుడు అందుకున్నాడు

వసిష్ఠుడు, మనుషులు మారరు స్వర్గాధిపతీ! దానికి వివాదమెందుకూ? అదొకఫాక్ట్ అన్నాడు విశ్వామిత్రుడు ఖండించాడు, మారతారు. మార్చవచ్చు, మారారు. నీదంతా బట్టీయం వేసిన వాదన పుస్తకాలు చదివి గుర్తుపెట్టుకుని స్టేట్‌మెంట్స్ యిస్తూ వుంటావు కొంతమంది మేష్టర్లు ప్రైవేట్‌గా యెమ్మేపాసై, జెంకిన్స్‌పరమశివన్ చదివిక్లాసు కొచ్చి పిల్లలకి పాఠం బోధించే వారట. నీవు అలాటివారి జాబితాలో చేరుతావు వసిష్ఠా వసిష్ఠుడు నవ్వాడు. చదువుకోకముందు కాకరకాయ అనేవాడట చదువు వంటబట్టాక కీకరకాయ అనసాగాడుట, నువ్వా జాబితాలో చేరుతావు విస్సీ! స్వర్గాధిపతీ! నేను పరిశీలన చేసే చెపు చెపుతున్నాను. వట్టిపుస్తకాలచదువుకాదు నాది. శాస్త్రులను గౌరవిస్తానని విశ్వామిత్రనన్ను యెద్దేవా చేస్తున్నాడు. అనుభవించినా బుద్ధిరాదువీడికి, యేదీ మేనక తన గుణంవదిలి, మనసు మార్చుకుని వీడినే అంటిపెట్టుకుని వున్నదా? దానిలాటి వారంతా అంతేనని తెలిసీ మేనకకివశుడైనాడు. వీడుఫూల్,

విశ్వామిత్రునికి ఆవేశం కలిగింది.

వసిష్ఠా, నిరూపించాలి గెలిచేస్తేలాభమేమిటి?

వసిష్ఠుడు శాంతంగా జవాబిచ్చాడు.

విశ్వామిత్రా! నేనేలనిరూపించాలి? నీవే చేయాలా వని పందెం వేస్తే బాగుంటుందేమో!

ఇంద్రునికి భయంవేసింది. యేమని పందెంవేస్తారో! ఖర్మ! వీళ్లిద్దరూ సభలో లేకపోతే సభబోసిపోదూ?

వుడికిపోయిన విశ్వామిత్ర లేచి నిటారుగా నిలబడి, తనపొడవైన నల్లనిగడ్డం రాచుకుంటూ రుద్రాక్షల తావళం చుట్టిన శిఖ ఆడిస్తూ, చేతులోని రుద్రాక్షల తావళం ఆడగా అన్నాడు.

నువ్వు కొందరిని పేర్కొను. నేను అన్నది నిరూపిస్తా. వసిష్ఠుడు దిలాసాగా అన్నాడు.

చూద్దాం చూద్దాం కొందరు అని బహువచన మెందుకు? వేనొక స్త్రీ బయోడేటా రాసిస్తా నువ్వదిచదివి వెళ్లు కూడా తిరిగి నానరే, అదృశ్యరూపంలో వెన్నంటినా సరే నీయిష్టం నీఓపిక ఆమె మారలేదనీ మారబోదనీ నీకే తెలుస్తుంది, పందెము అం టావా? నువ్వు నన్ను గెలిచేయటంమానాలి. నేను వోడిపోయా ననుకో, నీతోయింత వాదనకు దిగను. గొఱ్ఱెలాగా తలవూపుతూ నువ్వు చెప్పేదానితో యేకీభవిస్తాను. అనితన అంగరఖాలోని లేఖిని తీసి, తాళపత్రాలు తీసి, రిపోర్టర్‌లాగా నిలబడి, బయో డేటా వ్రాసి విశ్వామిత్రున కందించాడు, లేఖినీ మిగిలిన పత్రాలూ మళ్లా అంగరఖాలో దాచుకున్నాడు.

ఇంద్రుడు సభచాలించాడు.

## 2

విశ్వామిత్రుడు తన ఆశ్రమానికి వెళ్ళి వసిష్ఠుడిచ్చిన

తాళ్ళిలు చదివాడు కేసువట్టబోయే లాయరులాగా స్టడీవేశాడు శిష్యులకన్నీ అప్పగించి ఒంటరిగా బయలుదేరాడు

అదృశ్యరూవంలో అంటిపెట్టకునుండాలా దృశ్యుడై వెన్నంటివుండాలా అనే మీమాంసలోపడ్డాడు, ఆలోచించి మళ్లా బయోడేటా కన్సల్ట్‌చేశాడు, మగవాడిని ఖాతర్ చేయదని చదివి మగవాడి రూపంలోనే అంటిపెట్టుకు ఉండదలచాడు విశ్వామిత్ర, యేరూపంలో, అనిమళ్లాడైలెమ్మాలోపడ్డాడు. కొడుకు రూవంలో అయితే బాగుండేట్టుతోచింది సింహం జూలు విదిలించినట్టు విరబోసిన తలవిదిలించి మగడినే యీసడించి కొట్టేదట,

సంపాదనా చట్టుబండిలూ లేదుకానీ అధికారం కావాలి సలహాలివ్వటానికి సిగ్గులేదు అని కత్తులుగుచ్చుతున్నట్టు చూసే దట ఆ అలవాటులోనూ మార్పులేదు.

హిట్లర్ పెద్దగా అరిచి, గుడ్లురిమి. అనుయాయులను కంట్రోల్ చేసేవాడట. ఈమె లడహిట్లర్ సెల్ఫ్‌సెంటర్డ్ వుమన్ కొడుకును దయగాచూస్తుందేమో.

గుర్తుపట్టి యిల్లుచేరి, దేశదిమరి అయిన కొడుకు పశ్చాత్తప్తుడై యిల్లు చేరినట్టు, ఆమె పంచన చేరి అడ్జస్టకావటం కొంత కష్టమే అయింది విశ్వామిత్రికి.

ప్రస్తుతం మగడులేడు దిలికేగాడు, ఆమెకి గుండు, తెల్లధోవతీ, చేతులకూ చెవులకూ ముక్కుకూ యేమీలేవు. పాదాల వేళ్లకు, సీలమండలదగ్గరా యేమీలేవు, మెళ్లో చిన్న చిన్న రుద్రాక్షల తావళం మెల్లిగా తల్లిని స్టడీ వేస్తున్నాడు.

లేడికి విహంగము అని మరోపేరున్నది హం అంటే భూమి మీద కొద్దిగా పైగా వుండే ఆకాశం యెక్కువసేపు గెంతుతూ, తక్కువసేపు నేలమీదుంటుందని అర్థం అలాగేయీమె యెక్కువకాలం రెళ్లలో ప్రయాణించి వూళ్లమీద తిరుగుతూ తక్కువకాలం యింట్లోకనిపిస్తుంది. ఒకమోస్తరుగా యీమె విహగంమే విహంగి అనచ్చు.

స్టడీ చేస్తుండగా మగని ఆర్డీకం వచ్చింది, కొడుకు ఎక్కువపాలు పోయించుకుని లోపలదాచాడు.

ఎక్కువపోసిన పాల డబ్బుయివ్వమని గొల్ల గంగమ్మ అడిగింది డైలాగులు దొర్లినాయి.

యెక్కువ పాలెక్కడపోశావు లెక్కట్టి యిచ్చేశాగా అన్నది విహంగి.

నీకొడుకు నిన్నసాయంత్రం చెప్పాడు. పొద్దున్నే ఎక్కువ పాలు తెచ్చి పోసినాను, అబద్ధమాడుతున్నానంటారా? నాపాలడబ్బు నేనడుగుతున్నా నీవల్లే యేదో మిషపెట్టి గుంజుతున్నానా? అన్నాది గంగమ్మ కళ్ళల్లో హేళన మాటల్లో పొగరు నోరునవ్వుతు టీనొసలు వెక్కిరిస్తున్నాయి.

వాడు తెమ్మంటే తెచ్చిపోశావూ? మింగమెతుకులేదు మీసాలకి సంపెంగనూనె అని, యేమిటి చెప్పి తెమ్మన్నాడూ? అని నిలేసింది.

నీమొగుడి తద్దినమనీ, వరమాన్నానికి ఎక్కువ పాలు కావాలనీ యీ పోసేపాలు కాఫీలకే చాలవనీ అన్నాడు. నువే అడుగు మంజేతి కంకణానికి అద్దమెందుకు? అడుగో లోపలికి జారుతూ నవ్వుతున్నాడు నీముద్దులకొడుకు

విహంగి గొంతు వాల్యూము హెచ్చింది. గుడ్లురిమింది. విరుచుకు పడింది కొడుకు మీద,

నాలుగురాళ్లు పోగుచేయటం చాతగాదుగానీ తండ్రికి తద్దినం పెట్టగలవూ?

ఈ గలాటాలో దుక్కలాంటి కుక్క ఒకటి దొడ్డిదోవనంతి వచ్చి జొరబడి పాలుత్రాగేసిదౌడు తీసింది.

విశ్వామిత్రుడు నొచ్చుకోకండా అన్నాడు.

వడ్డీయేగా నువ్వు చెల్లించేదీ. అసలుకాదుగా నువ్వు పోయించుకున్నపాలు కుక్కనాకి గిన్నెతోమి బోర్లించి వెళ్లింది. నేపోయించుకున్న పాలేవున్నాయి గంగమ్మకి డబ్బుపైసే వెళ్లిపోయెదిగా తద్దినం పెట్టేది నేనే యథావిధిగా పెడతా నాకు యంత్రాలు విదానమూవచ్చు, నువ్వెట్లా పెడతా? యెంత స్థానాధీశ్వరుడి దుహితవైనా ఆడదానివే అని నవ్వాడు

రెచ్చిపోయింది విహంగి నాయింటో నామాటే! లా ఇంకొకరు పాలుతెమ్మనేందుకు హక్కులేదు అంటూ గొల్ల గంగమ్మ మీదికిపోయింది.

గంగమ్మ గంగానమ్మ అయింది.

నీయిల్లేమిటీ? నీకూతురిల్లిది కిమ్మిని బ్రహ్మనిచేసి, యిల్లంతాబాగు చేయిస్తానని, డబ్బుగుంజుతూ యింట్లోవుండి పోయావు నువ్వుమొదట్నించీయిడేవరస పల్లెలో భాగాలు ఏం చేశారని సంతోషించి వట్నాని కొచ్చి, భాగ్యమంతుల యిళ్ళ మధ్యవున్నతమ్ముదింట్లోచేరి, అద్దెకున్నావాళ్ళని వెళ్ళగొట్టావు. మరదలొచ్చేదాకా పాతుకునేవున్నావు మరదలూ నీకంటె

రెండాకు లెక్కువే చదివింది. ఆది లాయరుకూతురు. ఇల్లుపాత దని అమ్మించింది, నీమేనత్త పాక ఖాళీగావున్నది. అందులో వుండి పాకబాగుచేయు అన్నది. దానికి కోపగించి రగడచేశావు డబ్బువదలబుద్ధిగాదు. రామ్మ! రామ్మే! అనిదీర్ఘాలు తీసింది.

కొడుకువచ్చి తనరొంటినవున్న అయిదు రూపాయల నాణెం తీశాడు, జాపివున్న గంగమ్మ చేతిలోపడేశాడు, గంగమ్మ నవ్వుతూవెళ్లిపోతూ కిటికీలోంచి తొంగిచూస్తున్న అల్లుడిని చూసి నవ్వింది, అల్లుడేమో! బాగా అంటించావు, అని అభినయిస్తూ మెచ్చాడు గంగమ్మని.

విశ్వామిత్రుడు వసిష్ఠుడిచ్చిన పత్రాలు కన్సల్ట్‌చేశాడు, నిజమైందే. మారలేదే యీమె వోడిపోతానేమో అనుకున్నాడు. కాని విహంగి రూపం చూసి నవ్వువచ్చి తలపంచుకున్నాడు.

3

విశ్వామిత్రుని గుర్తించిన యితర ఋషులుకొందరు విశ్వామిత్రా! యిదేంపనీ! పామరుల మధ్యతిరుగుతున్నా వెందుకూ? నీమేధస్సుకూ సమర్ధతకూ యోగ్యమైన పనేనా యిదీ? సృష్టికి ప్రతిసృష్టి చేసినవాడివి మాతో రా, రాజకీయా వింతకంటె ఆనందమిస్తాయి అనిపిలిచారు.

ఆనందం కాదు మనుషులు మారుతారా అని పరిశోధన చేస్తున్నా. అన్నాడు విశ్వామిత్రుడు.

వసిష్ఠునితో తగూపెట్టుకున్నారా యేం? వాడు నిన్ను తేలిగ్గా రెచ్చగొట్టి వినోదిస్తాడు వాడికదోసైదు బిజినెస్ నీపూర్వాశ్రమంలో నువ్వురాజువని మరిచిపోడు, అనినవ్వి విశ్వామిత్రుని బేయిపట్టుకుని లాక్కెళ్లారు.

వాళ్లునడిచి పోతున్నారు.

రాజులేమీ తక్కువ వారుగాదు వీడిరాజ గురుత్వం. పూజారిత్వంవీడు పెట్టాడుగా మావంచిముహూర్తం వీడిముహూర్తం ధర్మమా అని, నిక్షేపమంటి రాచబిడ్డ, రాజ్యాభిషేకం లేకపోగా అడవుల పాలైనాడు సత్యాన్ని ఆరాధించే దశరథుడు దివికేగాడు అయిపోయిందీ తోకెంబడెళ్లి రామునిచేత తండ్రికి తిలోదకాలిప్పించాడు యీరాజుల నాశ్రయించుకుండే ధీశాలి. అని నవ్వాడు విశ్వామిత్ర.

ఋషులు విశ్వామిత్రుని మబ్బులలో విహరింపజేసి, క్రతువులు చేయించి, వదలి వెళ్ళిపోయారు.

విశ్వామిత్రునికి తనతల్లీ తమ్ముడూ చెల్లెళ్లూ. అప్పాబావా గుర్తువచ్చారు వెతుక్కుంటూ వెళ్తే యింట్లోయెవరో కొత్త ముఖాలూ,

ఈయింట్లో వుండేవాళ్లేరీ? అనడిగాడు.

మీరా! విస్సిబాబూ! మీఅప్పాబావా గుజరాతు వెళ్లారు తక్కినవాళ్లు అరవదేశం వెళ్లారు. మనవాళ్లేట వచ్చి, నీతమునికుద్యోగ మిప్పిస్తాం రమ్మని తీసికెళ్ళారు.

ఊరిపేరేమిటి? అవడిగాడు నిలబడే.

తిరుత్తని లేదా పల్లిపట్టు మీకు కరకట్టుగా తెలియదు. సంతోషంతో మూటాముల్లే కట్టుకుని అంతా ఆదరాబాదరా వెళ్ళిపోయారు నువ్వుపోతావా వాళ్లదగ్గరకే? అన్నాడు గొల్ల గోపన్న వాడు కావడివేసుకుని నీళ్లు పోస్తాడు,

పోతానని తలూపాడు విశ్వామిత్ర.

పాదయాత్ర చేస్తూ, దారితెలుసుకుంటూ అడిగిన వారందరికీ క్రతువులు చేయించి పెడుతూ గమ్యంచేరాడు విస్సిబాబు

అదేదో ప్రైవేట్ కంపెనీలో టైపిస్టు పనితమ్మునికి పెద్ద రాబడిరాదు ఆపనిమీద.

ఇంట్లోసాయపడసాగాడు విశ్వామిత్ర నీళ్లు తోడటం కిరాణా తేవటం వంటసాయం సాయంకాలం గోష్ఠి ఉపనిషత్ పఠనం వాటి అర్థం సులభ శైలిలో చెప్పటం మనుషులు శ్రోతలుగా రాసాగారు. పరిచితులైనారు.

అపరిచితులలో ఒకరికి పిత్రార్జితంగా అచ్చుయంత్రం మిగిలింది. కాని దాని వినియోగంరాదు. మాటల సందర్భంలో విస్సిబాబు, అచ్చుయంత్రం వినియోగించుకోటంలో ప్రవీణుడని బైటపడింది,

విస్సిబాబూ! మనిద్దరం కలిసి దాన్ని వినియోగించుకుందాము. ఊళ్లో క్రతువులు చేయుట యందాసక్తి గలవారున్నారు. నాకు తెలుసు కాని వారికి శాస్త్రీయంగా క్రతువు చేయటంరాదు పెళ్లిజరిపించటమే రాదసలా ముందు తలంబ్రాలు పోయించి తరవాత సూత్రధారణ జరిపిస్తాడు, అలాగే నోములూ, వ్రతాలూనూ శ్రీసూక్తం రాదంటాడు. వెనకది

ముందూ! ముందుది వెనుకా చేయిస్తాడు. పూజచేయిస్తూ ఆచమ్య అని అప్పుడు నీళ్ళు తాగమంటాడు ఆనందనీరాజనం తర్వాత మంత్రపుష్పం అనే పద్ధతి తెలియదు. ఇలావుంది పూరి పరిస్థితి.

నేను రాజకీయాల్లో వుండేవాడిని అవినీతినేరం పక్షపాతం బంధు ప్రీతీ, ఆశ్రితపక్షపాతం ప్రభుత్వవాహనాలు వాడుకోటమేగాక, అధికార దుర్వినియోగమేగాదూ, అన్నీ న్యాయస్థానంలో నిరూపించి ఆరేళ్ళు రాజకీయాలలో జొరబడరాదని శ్రీముఖ మిప్పించారు. వాళ్లంతా మడిగట్టుకున్నారని విస్సబాబూ వాళ్ళకాళ్ళబేరానికి వచ్చాకే వెళ్దామని ధనర్జన చేయాలని చూస్తున్నా అని పొదవెళ్లబోశాడు? పరిచితుడు

విస్సబాబు ప్రోత్సాహంతో పెద్దగది అద్దెకు తీసుకున్నారు తక్కిన సరంజామా అంతా, నిమిషాలమీద సమకుర్చాడు పరిచితుడు.

విశ్వేశ్వర ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్‌కంపెనీ అనిబల్ల మీద రాయించి బల్లకట్టారు.

విస్సబాబుకి పేరు వచ్చింది. క్రతుచేయించమని పిలుచ్చెత్తున్నారు విశ్వామిత్ర నవ్వుకున్నాడు.

వీళ్ళకి శ్రద్ధాభక్తిలేవు, పలుగురూ చూస్తున్నారాలేదా, డబ్బుమిగులుతున్నదాలేదా? సంచారాలు మిగులుతున్నాయా లేదా అని చూసుకుంటున్నారు. పోనీ అదీ మంచిదే. క్రతువులు మరుగున పడిపోకుండా నిలిచివున్నాయి. శ్రమంతా వారిదే.

వచ్చినపని మరిచానే అనుకుని తల్లివిహంగిని నోటీస్ చేయసాగాడు విస్సి. తమ్ముడేమో ఇహిహీ అనినవ్వుతూయింటి వెచ్చాల ఖర్చులు తల్లి నెత్తిన రుద్దుతున్నాడు తల్లియేమో యెంత ర్ధప్పవున్నట్టు, అరెస్టుకాకుండా వుండగలందులకు ప్రయాణం చేసి నవ్వుతూవస్తుంది. అంటీకొంగున.బొడ్లోనూ డబ్బున్నదన్న మాట. దానికే మరోపేరు పిచ్చికలుచేరినై.

వూళ్లోనే మరోపేటలో చివరిచెల్లెలు తవభర్త పిల్లలతో చిన్నబంగ్లాలో వున్నది. ఆకడసారి బిడ్డ తనవరుణ్ణి తనే చూసుకున్నది. వాడిని నడిపిస్తున్నది. తల్లికిసాయపడాలని ఆశయం తనను సంప్రదించకుండా కాపరం వెలిగిస్తున్నదని ఆకడగొట్టు బిడ్డని బ్లాక్‌మెయిల్ చేస్తుంది తల్లి యేమేమి గుంజగలదో అవన్నీ గుంజుతున్నది.

విస్సిబాబు పరిచితులలో ఒకడు వాళ్ళవూరివాడే. వాడికి విస్సిబాబు యేవరో తెలియదు. కాని విహంగి తెలుసు రాబంద్

ఆనాడు పొద్దున్నే స్నానం చేసి అనుష్ఠానాలు నెరవేరుస్తున్నాడు విస్సి, తక్కువకులాలవారు యిద్దరొచ్చి. రైతు బిడ్డలన్న మాట దణ్ణం పెట్టి, తెచ్చినవి అక్కడుంచి నిలబడ్డారు.

యేమిటి? అనడిగాడు విస్సి,

స్వామీ! మాక్కూడా పూజ చేయటం నేర్పాలి. మంత్రం ఉపదేశిస్తేమేమూ జపిస్తాము. భయభక్తులు వెల్లడించారు.

వాళ్ల భక్తి ప్రపత్తి చూసిన విశ్వామిత్రున కానందం కలిగింది.

మీకువాటితో పనిలేదు, మీరుకష్టజీవులు శ్రమిస్తారు. భూమికి మొక్కుతారు, ఆకాశం వంక చూసి దేమునికి దణ్ణం పెట్టి మీకష్టాలూ యిబ్బందులూ చెప్పుకుంటారు. బాగాతీరుబాటున్నవారూ తినడానికున్నవారూ పొద్దుపోక పూజ అనీ మంత్రమనీనేర్చి యేదో చేస్తున్నట్టు నటిస్తారు, మీకున్న నమ్మకం వారికుండదు,

అట్లంటే యెట్లసామీ! యెప్పుడూ చాకిరీయేనా? మట్టిలో బురదలో పొర్లాడటమేనా? కాను మంత్రం ఉపదేశించినారట. వారుజపించారట. వారికోర్కెలు తీరాయుట. మాకూ కావాలి. మేమేమి తప్పుచేసినామని, తక్కువకులమంటారు? మళ్లా మొక్కరు. ఇదేట్లావుందంటే వెనకటికోగొల్లవాడు ఒక బ్రాహ్మణ్ణి మంత్రం నేర్పమని అడిగాడట బ్రాహ్మడు నవ్వి, దొల్లిగద్ద నెక్కిన నల్లనయ్యా! బోసేసి పోవయ్యా! అనినేర్పాడుట.

వారిద్దరిలో తెలివిగలవాడన్నాడు. ఆకత, విన్నాము సామీ! అగొలనికి కిట్టయ్యకనిపించేశాడు, వాడు పెట్టినది తిని వెళ్లేవాడు, పోనీమాకు అలాటిదేపుపదేంచండి, మళ్లా మొక్కరు.

ఈలోపల విహంగి తలుపుచాటున పొంచివుండి యిదంతా వింటూ, బయటికొచ్చింది. అక్కడున్న వాటిని చూసింది. కళ్లు మెరిసినై పెద్ద పెద్ద లేతమొక్కజొన్న కండెలు, దోసపండ్లు పెద్దవి, కొత్తపేరుశనగకాయలు, సీతాంకాయలు, కొబ్బరిబోండాలు వాటినింట్లో పుంచిమళ్లా వచ్చింది ముక్కుపిక్కుంది గూడెగరేసింది. మునుగూఎమిటా సద్దుకున్నది, యే మే మి కా వా లో చెప్పింది.

మంచి నెయ్యితేవాలి. ఇక్కడ నెయ్యి మురికివాసన, చెట్లకు పెద్దపెద్ద చింతకాయలు వేలాడుతున్నాయి. ఆవికొట్టి తేవాలి, ఊరగాయ పెట్టుకోవాలి. యేటికేడాదీ పనికొస్తుంది మామిడికాయలు తేవాలి చింతచిగురు, పొన్నగంటి తేవాలి.

పిస్సిబాబు విసుక్కున్నాడు.

నువ్విలా నీక్కావాల్సినవన్నీ డిమాండ్‌చేయరాదు అసలు వాళ్ళు తెచ్చి యిచ్చినవే తీసుకోరాదు. దైవాన్ని అమ్ముతావా ఉచితంగానే నేర్పాలి.

ఇహ అయినట్టే, అయిదు వేళ్లానోటికాడికెలాపోతాయి? కూచుని తింటే కొండలు కరుగుతాయి వేళ్ళవంచనిదీ వెన్న వస్తుందీ? అడగనిదీ అమ్మయి నాపెడుతుందీ అన్న సత్యం నడవరాదూ? గోదావరికి తేలుకుట్టిందిట అలా అంటిస్తూ ల తాటిస్తూలోపలికెళ్లింది

స్నానంచేసి మంచిబట్టలు కట్టివచ్చాము స్వామీ! కర గడుపే, మళ్లా మొక్కుచెల్లించారు విస్సిబాబు రెండు పీటలు తెచ్చివేశాడు.

ఆలావాటిపై పద్మాసనం వేసికూచోండిద్దరూ అన్నాడు తాను కూచుని పద్మాసనం చూపాడు

వచ్చిన పని నెరవేరిందని యిద్దరూ సంతోషంతో లేచారు

దణ్ణాలుసామీ కందసామికీ, మురుగన్‌కీ గుడి కట్టిస్తాము కోవెలల శంకుస్థాపన చేయాలతాము పిల్లకాయలకి బడపెడ తాము సదువుతోబాటు బుద్ధీ సెప్పాల తాము

విస్సబాబు తలూపాడు వాళ్లువెళ్లిపోయారు.

వాళ్లట్లావెళ్లారు పరిచితుడు స్వామి వచ్చాడు. స్వామి దూరాన్నించే యిదంతా చూశాడు.

కూచోస్వామీ! అన్నాడు విస్స.

కూచుంటాగానీ, ఆమెమీకుతెలుసా? వీళ్లింటోవున్నారేం? మీబంధువులా? మెల్లిగా అడుగుతూ అరుగుమీద కూచున్నాడు.

స్టడీ చేస్తున్నా ఆమెని?

యేమి తెలుసుకోవాలనీ?

"మనుషులు మారుతారా మారరా అని"

మారరు అనే తెలుస్తుంది. ఇప్పుడింట్లోకి పోయిందే ఆమె నాకు చిన్నప్పటినించీ తెలుసు నేను స్టడీచేశాను.

యేమి తెలిసిందీ? అనడిగాడు విశ్వామిత్రి వసిష్ఠుడిచ్చిన బయోడేటాగుర్తువచ్చింది.

భాగ్యవంతుల యిళ్ళమధ్యవుంటే, వారి బంధువని గౌరవ మర్యాదలు లభిస్తాయని ఊహిస్తుంది. యెవరియిల్లైనా ఆక్రమించటం ఆనందమిస్తుంది,యేదో చేదోడుయిస్తున్నట్టు నమ్మిస్తుంది. కాని కావాలిసినవన్నీ నేర్పుగా లాగుతుంది అంతలోనే గోరోజనం పెరిగి, తనను గౌరవంగా చూడటంలేదని సమయం చూసితిట్టుతుంది స్వంతకూతురూ అల్లునికే యీ రివాజ చూపింది.

ఇప్పుడీఊళ్లో చివరిబిడ్డవున్నదా, నేర్పుగా యీయింటికి అద్దెకట్టిస్తున్నది. అమ్మా! రేషన్ బియ్యం బాగాలేవు చాలవు

గూడాను నువ్వు తెల్లని సన్నబియ్యం అన్నం, మనిషన్నం పూల్సుకివేస్తున్నావు, వేయకు. వాళ్ళకు నెలవారీ జీతాలందుతాయి. అన్నం దాచివుంచు కొత్తకోడలికి, నీపదినకు కాఫీ టిఫినూ అలవాటులేపు వదినకు పొద్దునపూట వంపుతాను వచ్చి అన్నంతిని పోతుంది వూరగాయవేయి. చాలు అని మంచిగా వేర్పుగా ఒప్పందం చేసుకున్నది పూర్ణన్ని పిలిచి, కూరలు కోయించి సంచీనింపమని తెచ్చుకుంటుంది. అని నవ్వుతూ లోపలికి చూశాడుస్వామి.

నేపోవాలి. నామాటలు గుర్తుంచుకో ఇగోపెరగగానే దులిపేస్తుంది వక్కపట్నంలో అచ్చాఫీసు పెడతారట. తెలిసినవాళ్లుంటే తెమ్మన్నారు, నిన్నుతీసికెళ్తా, మాటిచ్చివచ్చాను. అనిలేచిపోయాడు.

విశ్వామిత్రి శంకుస్థాపనా, పునాది రాయివేసి, పిల్లలకు పలకాబలపం పంచి, ఓనమః శివాయః అనిరాసిచ్చి, దిద్దటం నేర్పిసంతోషంగా యింటికి వచ్చాడు.

తల్లి కనబలేదు. అమ్మయెదీ? అని తమ్ముని అడిగాడు.

తమ్ముడు నిలబడి వున్నాడు.

చెల్లిబంగ్లాకెళ్లింది యెందుకో కోపమొచ్చింది అమ్మకి నాకర్థంగాలేదు. విసవిసావెళ్ళింది చెల్లినీ బావనూ తిడుతుందెమో అని బిక్కమొహం పెట్టాడు,

బంగ్లావేపు నడిచేవెళ్లాడు విశ్వామిత్రి దూరానికే కేకలు వినవస్తున్నాయి. అదితల్లిగొంతే.

గేటుతీసుకుని లోపలికెళ్లాడు.

రోమియోజూలియట్ నాటకంలో బాల్కనీ సీన్‌లాగా మరువలేని సీను కంటబడింది.

చక్కని పూలతోటా, పక్కగా ములగచెట్టు ములకాడలు వేలాడుతున్నాయి, లోతులేని బావి. కూరపాదులు, ఆకుమడులు బాజితేగ,

అందమైన చిన్న బంగ్లాచుట్టూస్థలం వరండా మెట్లమీద కూచుని పెద్దచెల్లెలు రంభ, చెల్లిపిల్లలతో ఆడుతున్నది.

ఒకప్పూను దూరంగా నిలబడి వినోదిస్తున్నాడు, వరం డాలో దూరంగా అల్లునిపేపువారు కుర్చీలలో వున్నారు. వారూ దండుకు పోవటానికే వచ్చివుండాలి కానిదానిపేరు వీరముష్టి అంటారు జనులు చిన్న చెల్లెలేమో తెల్లమొహంవేసి వంటింటి వాకిట్లో నిలబడివున్నది.

విహంగి అంకెలువేస్తున్నది, చేతులాడిస్తున్నది.

సద్దితిని పొమ్మని, నాకోడలికి కబురంపుతావే? నా కోడలు పనిమనిషా? నువ్వెంతజేసు? నీమొగుడెంతజేసు? నా సాటివారు భూపాటానలేరని అకాశవంచారం చేస్తున్నావే? అన్నది. అల్లునికడిగిపోసింది.

కూతురురంభమీది కెళ్లిలాగింది. వాళ్లంతా కుర్చీల్లో సోఫాల్లో బైఠాయిస్తే, నువ్వు నేలమీద తగలడ్డావా? అందం తక్కువా? కులం తక్కువా? పొలాలు లేవా? లేచిరా, వీళ్ళ పంచన చేరావేం?

రంభ, తల్లియిగో తెలిసి పకాపకనవ్వి రావన్నది.

జబ్బుగావున్నప్పుడు పూరికివుడాయించి, ఆరోగ్యంగా వున్నప్పుడొచ్చి డబ్బుగుంజుతూ వుండావు అది నీ జబ్బు అని విదిలించి రానన్నది

విహంగి వెనక్కు చూసింది, విస్సిబాబు కంటబడ్డాడు

దాన్నింటికి లాక్కురా అని ఆర్డరేసి, చరచరావెళ్లి పోయింది.

4

క్రతువులు చేయించుకున్నవారిలో ఒకరు విస్సిబాబుకి ఒకమంచి ఆవుదూడ ప్రజెంట్‌చేశాడు విస్సిబాబు ఉపదేశించిన నారాయణ కవచం జపించాడు కూతురు పెళ్ళి అయింది అల్లుడొచ్చాడు కొడుకు పెళ్లి అయింది. కోడలొచ్చింది మనమడు మనమరాలు కలిగి ఆనందమిచ్చారు ఆ ఆసామీ వేడుకున్నాడు

మీరీవూళ్లోనే వుండండి సామీ, గృహస్తుకావాలి

విస్సినవ్వాడు అదిజరగదు నేనొక పనిమీదవచ్చాను పోవాలి మావాళ్లు చెప్పకుండా వెళ్ళిపోయారు అని విచారంగా అన్నాడు

ఆవు విస్సిబాబుకి బాగా మాలిమి అయింది అమ్మటం యిష్టంలేదు దానమిచ్చినా. కొత్తయజమానిని వదలి పరుగెత్తు కొచ్చింది దూడా వచ్చేసింది.

వచ్చినపని అయిపోయినట్లుతోచింది విస్సిబాబుకి అన్నీ దానమిచ్చి, యిల్లు ఖాళీచేశాడు ఆవూదూడాతో కాలినడకను బయలుదేరాడు.

దేవపోడుగూనా, పల్లెవాజలు, గ్రామీణులు పల్లెకారులు బెస్తలు ఆదరించి మొక్కి మజిలీచేయమన్నారు శుశ్రూష చేశారు ఆవునూ దూడనూ మేపారు పాలూ పండ్లు ఆహారంగా యిచ్చారు మానవత అంటే యిలావుంటుందా అనుకున్నాడు విశ్వామిత్ర

విశ్వామిత్ర తన ఆశ్రమంచేరేప్పటికి తనకోసం ఫాక్స్ మెసేజ్ వేచివున్నది శిష్యులంతా గురువుగారెలాగైతేనేం వచ్చేశారని సంతోషించి ఆహారం తయారుచేసి, ఉపచారం చేసి, బడలికపోగొట్టారు

విశ్వామిత్ర ఒంటరిగా వున్నప్పుడు మెసేజ్ చదివాడు.

"బ్రహ్మర్షీ!

యెన్నిసార్లు ప్రయత్నించినా మీరందలేదు, ఔటాఫ్ స్టేషన్ అని జవాబువచ్చింది. విధిలేక ఫాక్స్‌మెసేజ్ పంపాను మీరులేని దర్బార్ చిన్నబోతున్నది. వసిష్ఠ మహర్షిగూడా మీరు తిరిగిరాలేదని బాధపడుతున్నారు. సభ్యులంతామీకోసం యెదురుచూస్తున్నారు ఆశ్రమానికి తిరిగిరాగానే సభకువచ్చి మమ్మానందింప జేయప్రార్థన.

స్వర్గాధిపతి
ఇంద్ర

విశ్వామిత్ర నవ్వుకున్నాడు, విశ్రాంతిపొంది బయలు దేరాడు.

ఇంద్రసభలో విశ్వామిత్రుని చూడగానే అందరూ హర్షం వెలిబుచ్చారు.

నవ్వు మొహంతో తనపీఠం మీద ఆసీనుడైనాడు విశ్వామిత్రి

వసిష్ఠుడు నవ్వుతూ వలకరించాడు.

యేమైంది విశ్వామిత్రా! చాలకాలముండిపో యావే.

నీదయవల్ల, నీతో పంతమాడినందుకు, నాకు బ్రహ్మర్షిని పూజించి సేవించే అవకాశం కలిగింది మాతృయజ్ఞం యధా విధిగాజేసి. గోధాన హిరణ్యదాన. పుస్తకదాన, వస్త్రదాన, అన్న దాన అన్నీ చేశాను తన ఆర్జన అంతా తనకే చెందాలని బ్రహ్మర్షి మరణశాసనం వ్రాయించింది అడవ్యంతా అమెదే యనినిర్విఘ్నంగా వాదులాడుకునే అవకాశమిచ్చింది తల్లిగారు

అందులోని వ్యంగ్యం అర్ధమై పెద్దగానవ్వాడు వసిష్ఠుడు జపమాల తిప్పుతూ అన్నాడు.

చివరివరకూచూశావా? విశ్వామిత్ర! యెంతఓర్మి! నిన్నభి నందించాల్సిందే, నేనిప్పుడు నిన్ను నాకన్న గొప్పవాడనని అంగీకరిస్తాను. అంత ఓపిగ్గా అంతమంది పామరులకు మంత్ర తంత్రాలు నేర్పటమంటే ప్రతిభే నావల్లగాదు మూఢులు ఆచ రించ గలరా అని ఆలోచిస్తాను అపాత్రులకిస్తున్నాననుకుంటాను

అట్టి అవకాశమూ నీతో వివాదంవల్లే కలిగింది వసిష్ఠా!

సభలోనున్న వారికేమీ అర్ధంగాలేదు

ఇంద్రుడు నవ్వుతున్నాడు.

సభికులకి అర్ధమయేట్టు వివరించు విశ్వామిత్రి!

"నీకు వీడియో ఫిల్మ అందిందిగా చూపించు"

సువ్వింకా రసవత్తరంగా చెప్పగలవు.

విశ్వామిత్ర ఫిల్ము చూస్తే మూకచిత్రంలాగావుంటుంది.

విశ్వామిత్రుడు లేచి నిటారుగా నిలబడి, అప్పటికప్పుడు ఆశుకవిత్వం అల్లి కొంతగానంచేశాడు. అభినయించాడు.

అదియొక విహంగి రంగు రంగుల కురంగి
మింటచూచుచు నుండు మిట్టిపడుచుండు,
రొక్కమెక్కడగలదా నిక్కిచూచుచునుండు
ముక్కు పీకుచునుండు మూతిచూచుచుండూ
వాన నాశ కిచే చక్కగా పవిగట్టి
నిక్కముగదానిని తా లాగుచుండూ.
అందితేనూ జుట్టు అందనిచొ కాళ్లూ
యేది యెక్కువలాభమని చూచు చుండూ

విశ్వామిత్రుని అభినయానికి ముగ్ధులైనారు సభికులు నిశ్శబ్దంగావుండి పోయారు.

నూరవ పడిలో పడినా నామాతృదేవత తనచివరి బిడ్డ వున్న మహానగరం వెళ్లామన్నది అక్కడ అన్ని సదుపాయాలు. ఉన్న గృహం కొని, అక్కడే స్థిరపడదామని పట్టుబట్టింది. కాని అల్లుడు ఆమహానగరంలో జరిగే అల్లర్లూ, కాల్పులూ, ఆస్తి నష్టం ప్రాణనష్టం, దౌర్జన్యకాండ, పాలకొరత, నీటియెద్దడీ, దీపాలువెలగవు, పనివారు పలకరు అని విశదీకరిస్తూ పేపర్ కట్టింగ్సు, ఫోటోలూ పంపుతూ అవగ్గలిగాడు నామాతృదేవతను బాగాస్టడీ చేశాడా చివరి అల్లుడు. ఆవిధంగా ఆకోరిక తీరక పోయినా చూపు ఆనకపోయినా, ఉపదేశాలు సలహాలు లా

పాయింట్సు. వ్యాఖ్యానాలు అన్నీ చేస్తునే ఉన్నది వేదాంత పంచదశిలోనివీ, యోగవాశిష్ఠములోని విషయాలూ అని వసిష్ఠునివంకచూసి నవ్వి ఆసీనుడైనాడు మళ్లా.

రామాయణంలోని అంతరార్థం, యెప్పుడూ సత్త్వగుణమే గెలుస్తుందనీ, ఆమహాకావ్యంలో నిక్షిప్తమైవున్న ఆదిత్యహృదయం మహిమా చెప్పేది, రాముడు పోరాడింది చీకటితోనే అన్నది రావణనీతి అలాచెప్తుంటే భక్తులంతా బ్రిహ్మర్షి అని బిరుదిచ్చారు. సాటిబ్రహ్మర్షిని సేవించితరించే భాగ్యమబ్బింది. భిక్షచాలా వచ్చేది రుచిగావుండేది. నాకు శ్రిమేలేదు భక్తులే ఆశ్రిమం శుభ్రించేసి గుడ్డలుతికి ఆరేసేవారు. అట్టి బ్రిహ్మర్షికి అంత్యక్రియలు పెద్దయెత్తున చేసి తరించాను, అంతకాలం వుండటంవల్ల నాజ్ఞానం పెరిగిందేగాని తరగలేదు. అని నవ్వుతూ అందర్నీ చూశాడు.

ఒక సభికుడు లేచి అడిగాడు రావణుడు నీతిచెప్పటమేమిటి బ్రిహ్మర్షీ! యెవరడిగారు యేమని చెప్పాడు రావణుడు? విశ్వామిత్ర గడ్డం రాచుకుంటూ చెప్పాడు, రాముడే అడిగాడు. సోదరా! రావణబ్రహ్మ! నీవు పెక్కేండ్లు రాజ్యపాలనచేశావు. లంకాధిపతివైనావు. అనుభవం సంపాయించావు నేను అయోధ్య చేరి రాజునై రాజ్యపాలనచేయాలి. యేమని సలహాలిస్తావు? దానికి రావణుడు, రామా! మంచిపనిచేయాలని తట్టగానే చేసేయి. చెడు ఆలోచన వస్తే చేతామా వద్దా అని ఆలస్యంచేయి నేను స్వర్గానికి నిచ్చెన వేతామనుకుంటూనే ఆలస్యంచేశాను. కాని సీతాదేవిని యెత్తుకు రావాలనే ఆలోచన వెంటనే అమలు చేశాను. మృత్యువు వచ్చింది,

రాముడు రావణనీతని మెచ్చాడు అని ముగించేశాడు విశ్వామిత్ర.